

ఓటు వినియోగించుకున్న యువత




కొత్తగూడెంలో బారులుదీరిన ఓటర్లు

# ముగిసిన పోలింగ్

కొత్తగూడెం నియోజకవర్గంలో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఓటర్లు కిక్కిరిసిపోయారు. పోలింగ్ సమయం ముగిసేంత వరకూ వేచి ఉండి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు అధికారులు పోలింగ్ కేంద్రాలకు గేట్లు వేశారు. సమయంలోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నవారిని ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులను వీల్‌చైర్లలో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తీసుకొచ్చారు. అధికారులను ఆయా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. – నమస్తే నెట్‌వర్క్



చుంచుపల్లిలో ఓటర్ల క్యూ



పాల్వంచలో..



పాల్వంచ రూరల్‌లో..



పాల్వంచలో..



ఓటు వినియోగించుకున్న మహిళ, పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ, పోలీసులు



పాల్వంచలో ఓటు వేసిన మంతపురి రాజుగౌడ్, వృద్ధులు



లక్ష్మీదేవిపల్లిలో..



కొత్తగూడెంలో..



పాల్వంచలో యువతి



చుంచుపల్లిలో..



జూలూరుపాడులో..



పాల్వంచలో...



జూలూరుపాడులో..



ఓటేసేందుకు కదిలిన దివ్యాంగులు.. పోలింగ్ గదికి తీసుకెళ్తున్న సిబ్బంది

## ఓటర్లకు ఉచితంగా ఆటో సౌకర్యం

పాల్వంచ, నవంబర్ 30 : పాల్వంచ పట్టణంలోని బసవతారకం కాలనీకి చెందిన భూక్యా రమేశ్ స్వచ్ఛందంగా ఆటోను ఏర్పాటు చేసి ఉచితంగా ఆటో సౌకర్యాన్ని కల్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు నడవలేని వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులను తన ఆటోలో తీసుకెళ్లి ఓట్లు వేయించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచడంతో పలువురు ఫోన్లు చేసి మరీ పోలింగ్‌కేంద్రాలకు వెళ్లారు. రమేశ్ కేటీపీఎస్‌లో జేపీఏగా పనిచేస్తూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో సొంత ఖర్చులతో 108 నంబర్ గల వాహనాన్ని కొనుగోలు చేసి అత్యవసర సమయంలో సేవలు అందిస్తున్నారు. పట్టణవాసులు రమేశ్‌ను అభినందించారు.



## రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 30 : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల గురువారం రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలోని కొత్తగూడెం నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోలింగ్ సామగ్రి తీసుకోవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై రిటర్నింగ్ అధికారికి సూచనలు జారీ చేశారు. మెటీరియల్ స్వీకరణలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మెటీరియల్ తీసుకోవాలని సూచించారు.

